## ట్రాఫిక్ ఏసీపీగా మస్తాన్ అలీ బాధ్యతల స్వీకరణ

వినాయక్‌నగర్, మే 7: నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తాత్కాలిక ఏసీపీగా మస్తాన్ అలీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ట్రాఫిక్ ఏసీపీగా వ్యవహరించిన నారాయణను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మస్తాన్ అలీని నియమించడంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు నిజామాబాద్, బోధన్ సీఐలు ప్రసాద్, చందర్ రాథోడ్‌తోపాటు ఇతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి, స్వాగతం పలికారు.

## భారత సైన్యానికి మద్దతు



సైన్యానికి మద్దతు తెలుపుతున్న టీయూ అధికారులు

డిచ్‌పల్లి, మే 7: తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యం భారత సైన్యానికి తమ పూర్తి మద్దతును ప్రకటించింది. ఈ మేరకు టీయూలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పహల్గాం మృతులకు నివాళులర్పించారు. ఉగ్రవాదులు భారతదేశం వైపు చూడాలంటేనే భయపడేలా మన సైన్యం తగిన తగిన బుద్ధి చెప్పిందన్నారు. కార్యక్రమంలో టీయూ సీపీఎంఏ అధ్యక్షుడు హరిప్రసాద్‌తోపాటు సంజీవ్, నరాల సుధాకర్, అరుణ్, గురువేందర్, దత్తు, నవీన్, శ్రీనివాస్, రాజు, అతిక్, విజయ్, గంగాధర్, నరేందర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికులకు సెల్యూట్..

మాక్లూర్, మే7: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయి ఎందరో భారతీయులకు శోకాన్ని మిగిల్చిన ఉగ్రవాదులపై భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో చర్య తీరుకోవడం గర్వంగా ఉందని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు

## పశువులకు టీకాలు వేయించాలి



టీకాలు వేస్తున్న సిబ్బంది

కోటగిరి/ రుద్రూర్, మే 7: రైతులు పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి రోహిత్‌రెడ్డి అన్నారు. కోటగిరి మండలంలోని బస్వాపూర్, అడ్కాస్‌పల్లి, రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన శిబిరాల్లో పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 70శాతం పశువులకు టీకాలు వేశామని తెలిపారు. కార్యక్రమంలో కోటగిరి మండల పశువైద్యాధికారి సురేశ్‌కుమార్, సహాయకుడు సుధీర్‌గౌడ్, గోపాల మిత్ర రాము, పశుమిత్ర రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్‌లో డాక్టర్ సంతోష్, సిబ్బంది సాయిరాజ్, రైతులు పాల్గొన్నారు.

# యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దు

- డ్రగ్స్, కల్తీకల్లు విక్రయిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలి
- యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు



బోధన్‌లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న పోలీసు అధికారులు



భీమ్‌గల్‌లో అవగాహన కల్పిస్తున్న యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారిణి హేమారాణి



ముదక్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మే 7: యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని యాంటీ నార్కోటిక్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు డిచ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని ఘన్‌పూర్ గ్రామంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి, కల్తీకల్లు, మత్తు పదార్థాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో గంజాయి, కల్తీకల్లు సమాచారం తెలిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై ఎండీ షరీఫ్, ఘన్‌పూర్ పంచాయతీ కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం ధర్పల్లితోపాటు దుబ్బాక, హోన్నాజీపేట్, ప్రాజెక్టు రామడుగు గ్రామాల్లో మత్తు పదార్థాలు, కల్తీకల్లు వినియోగం, అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ధర్పల్లిలో యాంటీ నార్కోటిక్స్ డీఎస్పీ ఉపేందర్ మాట్లాడారు. కార్యక్రమాల్లో ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సై రామకృష్ణ, ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీఎం సునీత తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లిలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహంచారు. కార్యక్రమంలో ఎస్సై మాలిక్ రెహ్మాన్, ఏఎస్సైలు వెంకట్, సుశీల్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయితోపాటు గన్నారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ డీఎస్పీ శ్రీధర్ మాట్లాడారు. యువకులకు క్రీడా పరికరాలు అందజేశారు. గ్రామంలో ర్యాలీ తీశారు. ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్‌రావు, ఎస్సై సందీప్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రం సిరికొండతోపాటు కొండాపూర్, పెద్ద వాల్గోట్, గడ్కోల్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. యాంటీ నార్కోటిక్స్ ఏసీపీ దీపక్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే.. వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం యువతకు క్రీడా పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో సీఐ భిక్షపతి, ఎస్సై రామ్, ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు. కోటగిరిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్సై సునీల్, రుద్రూర్‌లో నిర్వహించిన సమావేశంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ రమేశ్ ప్రజలకు అవగాహన కల్పించారు. రుద్రూర్‌లో యువతకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కోటగిరి నాయకులు విఠల్‌గౌడ్, ఏముల నవీన్, కోటగిరి పంచాయతీ కార్యదర్శి ముజబూర్ బేగ్, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న, ఏఎస్సై రాజు, రుద్రూర్ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ రవి, రైడ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చందూర్‌లో ఏసీపీ శ్రీనివాస్, ఎంపీడీవో నీలావతి మాట్లాడారు. అధికారులు పాల్గొన్నారు. పొతంగల్‌తోపాటు హంగర్గ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. టీఎస్ ఎన్‌ఏబీ సీఐ పుర్ణేశ్వర్, ఎక్సైజ్ సీఐ విలాస్‌కుమార్, ఎస్సై సునీల్ పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో నిర్వహించిన నార్కోటిక్స్ ఏసీపీ భిక్షపతి అవగాహన కల్పించారు.

బోధన్ పట్టణంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారి సుబ్బరామి రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడారు. బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎక్సైజ్‌శాఖ బోధన్ సీఐ భాస్కర్‌రావు, ఐసీడీఎస్ సీడీపీవో పద్మ తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో కల్తీకల్లుపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఎస్సైలు అనిల్‌రెడ్డి, విక్రమ్ మాట్లాడారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో భీమ్‌గల్ పట్టణంతో పాటు మండంలోని బడాభీమ్‌గల్, మెండోరా, పురాణీపేట్‌లో అవగాహన సదస్సులు నిర్వహించారు. రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారిణి హేమారాణి మాట్లాడారు. బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్‌లో అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. వేల్పూర్ మండలంలోని పడిగెల్, పచ్చలనడ్కుడ, వాడి, వేల్పూర్ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రాంనాయక్ , ఎస్సై సంజీవ్ పాల్గొన్నారు. ముప్కాల్‌లో నార్కోటిక్స్ సీఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఎంపీడీవో నరేశ్ అనంద్ పాల్గొన్నారు.

బోధన్ మండలంలోని పెగడాపల్లి, రాంపూర్, సాలూర మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏసీపీ సోమేశ్వర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మిద్దామని అన్నారు. బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, గ్రామస్తులు ఉన్నారు. ఎడపల్లిలో నార్కోటిక్స్ సీఐ రమేశ్‌రెడ్డి, ఎస్సై వంశీకృష్ణారెడ్డితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. నవీపేట మండలంలోని జన్నేపల్లి, నవీపేట, ఫత్తేనగర్, ఫకీరాబాద్ తదితర గ్రామాల్లో రాష్ట్ర యయాంటీ నార్కోటికస బ్యూరో అధికారి కరుణ ప్రసాద్ మాట్లాడారు. ఎస్సై వినయ్, ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ పాల్గొన్నారు. ఏర్గట్లలో కల్తీ కల్లు, గంజాయి నిర్మూలనపై ఎస్సై రాము కల్పించారు. ఆర్మూర్‌లోని పెర్కిట్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. రెంజల్ మండలంలోని కందకుర్తి, సాటాపూర్, నీలా గ్రామాల్లో అవగాహన కల్పించారు. నీలా గ్రామంలో యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రికెట్ కిట్లను టీజీఎన్‌ఏబీ సీఐ సౌమ్య నాయక్ క్రికెట్ కిట్లను అందజేశారు. రెంజల్ ఎస్సై చంద్రమోహన్, డాక్టర్ వినయ్‌కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని గుత్ప, మాక్లూర్, మాణిక్‌బండార్, ఓడ్యాట్‌పల్లి గ్రామాల్లో అవగాహన కల్పించారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ బుచ్చయ్య మాట్లాడుతూ డ్రగ్స్, కల్తీకల్లు ఎక్కడైనా విక్రయిస్తే 1908 నంబర్‌కు సమాచార ంఅందించాలని సూచించారు. నందిపేట్, అయిలాపూర్, ఖుద్వాన్‌పూర్, డొంకేశ్వర్ గ్రామాల్లో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు. డీఎస్పీ శివంనాయుడు మాట్లాడారు. ఎక్సైజ్ ఎస్సై సింధు, నందిపేట్ ఎస్సై చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం



ధర్పల్లిలో హైమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి

ధర్పల్లి, మే 7: ధర్పల్లిలో నాలుగు చోట్ల ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మాజీ ఎంపీపీ నల్ల సరికారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత అందించిన రూ.ఆరు లక్షలతో నాలుగు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మరో రూ.నాలుగు లక్షలతో వేంకటేశ్వర స్వామి ఆలయ రోడ్డులో సీసీ నిర్మాణం చేపట్టేందుకు భూమిపూజ చేశామన్నారు. ఎమ్మెల్సీ కవితకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి, నాయకులు నజీర్, మోహన్, మజీద్, మహిపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## భూవివాదంపై విచారణ

డిచ్‌పల్లి, మే 7: మండలంలోని దూస్‌గాం గ్రామశివారులో గ్రామ దేవతలకు సంబంధించిన స్థలాన్ని ఒకరు కబ్జా చేయడానికి ప్రయత్నించటంతో గ్రామాభివృద్ధి కమిటీ మండల అధికారితోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గిర్దావర్ సంతోష్ ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. భూమిని చదును చేసిన వ్యక్తికి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిర్దావర్ మాట్లాడుతూ.. సదరు భూమి కోర్టు పరిధిలో ఉన్నదని, రికార్డులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## 10 నుంచి వేసవి శిక్షణా శిబిరాలు

సారంగాపూర్, మే 7: ప్రభుత్వ తరపున ఈనెల 10నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సేవ్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూపన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో ప్రతి రోజూ ఉదయం ఎనిమిది నుంచి మధ్నాహ్నం 12గంటల వరకు యోగా, డిఫెన్స్, డ్రాయింగ్, డ్యాన్స్, సాంగ్స్, కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు శిక్షణను వినియోగించుకోవాలని సూచించారు.

***ధర్పల్లి మండలంలో..***

ధర్పల్లి, మే 7: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పలు అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈవో రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు మండల కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

కోటగిరి, మే 7: కోటగిరిలో ట్రాన్స్‌కో ఏఈ బుజ్జిబాబు ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది వైద్యనాథ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు తీసుకోవాలి

నందిపేట్, మే 7: ట్రాన్స్‌కో సిబ్బంది విద్యుత్ పనులు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ సూచించారు. మండలంలోని ఆంధ్రనగర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన విద్యుత్ భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించే క్రమంలో జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాలపైకి వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యుత్ అధికారులు శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## సిర్పూర్‌లో వైద్యశిబిరం

ఖలీల్‌వాడి(మోపాల్), మే 7: మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమున్న మందులు అందజేశారు. నగరంలోని శ్రీగురు రాఘవేంద్ర సన్‌రైస్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## దవాఖానలోని లిఫ్టునకు మరమ్మతు పూర్తి



అందుబాటులోకి వచ్చిన లిఫ్టు

ఆర్మూర్‌టౌన్, మే7: 'దవాఖానలో పని చేయని లిఫ్ట్.. రోగులకు తప్పని తిప్పలు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనానికి వైద్యశాఖ అధికారులు స్పందించారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవఖానలో కొన్ని రోజులుగా లిఫ్ట్ పని చేయడం లేదు. దీంతో గర్భిణులు, బాలింతలు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై కథనం ప్రచురితం కావడంతో సంబంధిత వైద్యాధికారులు బుధవారం లిఫ్టనకు మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గర్భిణులు, బాలింతలు, రోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, సీపీ

కంఠేశ్వర్, మే 7: గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, పోలీసు కమీషనర్ సాయిచైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. యువత ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అన్ని విద్యా సంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చూడాలన్నారు. మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా నిషేధిత ఔషధాలను విక్రయించకుండా నిఘా ఉంచాలని, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ, డీఐఈవో రవికుమార్, విద్య, అటవీ, రెవెన్యూ, రవాణా, వాణిజ్య పన్నులు ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు



నగరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



బోధన్ మండలం పెగడపల్లిలో..



మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లిలో ..

## అల్లూరి సీతారామరాజుకు నివాళి

ఖలీల్‌వాడి/ బోధన్ రూరల్/మాక్లూర్, మే 7: దేశంలో వనరుల దోపిడీకి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు బండ మీద నర్సయ్య అన్నారు. అల్లూరి 101వ వర్ధంతి సందర్భంగా టీయూసీఐ ఆధ్వర్యంలో నగరంలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజిరెడ్డి, చిన్నయ్య, గంగాధర్, గంగమల్లు, రవి, గంగాధర్, పోతన్న, శ్రీనివాస్, మల్లికార్జున్, సూర్యం తదితరులు పాల్గొన్నారు. బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీడీసీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలను అర్పించిన యోధుడు అల్లూరి అని కొనియాడారు. మాక్లూర్ మండలంలోని ఒడ్యాట్‌పల్లిలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు గంగాధర్ ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీఈవోకు సన్మానం



డీఈవోను సన్మానిస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి, మే 7: రాష్ట్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారులతో ప్రభుత్వం ఇటీవల మూడు రోజుల సమావేశాలను హైదరాబాద్ లో నిర్వహించింది. ఈ సమావేశాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మూడు విభాగాల్లో ప్రతిభ చూపి పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అతడిని నిజామాబాద్‌లో బుధవారం బీసీటీయూ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పూల బొకే అందజేసి సన్మానించారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షుడు ఎ.మోహన్, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారుడు రమణ స్వామి, బీసీటీయూ మాక్లూర్ మండల అధ్యక్షుడు గంగోనే సంజీవ్ పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు గుర్తించాలి

- అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశం



కొనుగోలు కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆర్మూర్‌టౌన్, మే7: రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించడంతోపాటు, తక్షణమే మిల్లుల వద్ద అన్‌లోడింగ్ అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లను గుర్తించాలని అన్నారు. రైతులతో మాట్లాడారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన సంబంధిత అధికారులు, మెప్మా సభ్యులు ఉన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలి



భీమ్‌గల్‌లో పైప్‌లైన్ లీకేజీని పరిశీలిస్తున్న కమిషనర్ గోపు గంగాధర్

భీమ్‌గల్, మే 7: మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన సీడీఎంఏ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను పరిశీలించారు. లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేయించాలని ఏఈని, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పట్టణ నర్సరీని తనిఖీ చేశారు.

## యువకుడి ఆత్మహత్య

వినాయక్‌నగర్, మే 7: యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలోని గాజుల్‌పేట్‌లో బుధవారం చోటుచేసుకున్నది. టూ టౌన్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కథనం ప్రకారం.. గాజుల్‌పేట్‌కు చెందిన నిఖిల్(23) మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాగా యువకుడి ఆత్మహత్యకు కారణాలు తెలియలేదని ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## దరఖాస్తు చేసుకోవాలి

శక్కర్‌నగర్, మే 7: బోధన్ తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మహ్మద్ బషీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందేహాలుంటే ప్రిన్సిపాల్ 79950 57945, కళాశాల కో-ఆర్డినేటర్ సయ్యద్ అర్షద్ 94404 74207 నంబర్లుకు ఫోన్ చేయాలని వెల్లడించారు.

## పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రెంజల్, మే 7: మండలంలోని కందకుర్తి, బోర్గాం, నీలా, బోధన్ మండలం కల్దుర్కి, నెమ్లి గ్రామాల్లో బుధవారం పొగాకు కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించినట్లు వీఎస్టీ కంపెనీ ఏరియా సీనియర్ మేనేజర్లు బాల భాస్కర్, కృష్ణారావు తెలిపారు. నాణ్యమైన పొగాకు క్వింటాలు మద్దతు ధర రూ.11వేల 500 ఉందని ప్రకటించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ విక్రమ్, బోధన్ ఏరియా మేనేజర్ పవన్, మండల రైతు నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

ఆర్మూర్‌టౌన్, మే7: పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద ట్రైనీ ఎస్సై కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు.

## కార్మిక వ్యతిరేక కోడ్లను రద్దు చేయాలి

ధర్పల్లి/ ఇందల్వాయి, మే 7: కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సీఐటీయా జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ధర్పల్లిలోని బీడీ కంపెనీలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మేనేజర్‌కు సమ్మెను నోటీసు అందజేశారు. ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. బీడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, జిల్లా నాయకులు నవీన్, మొహీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయిలో సీఐటీయూ నాయకురాలు నూర్జహాన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అశోక్, గంగారాం, మల్లయ్య, బుజ్జన్న, గంగారాం, సాయిలు, గంగామణి తదితరులు పాల్గొన్నారు.



అమెచ్చూర్ తైక్వాండో డోజా ప్రారంభ కార్యక్రమాన్ని నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని సీపీ సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ బస్వ లక్ష్మీనర్సయ్య, ప్రెసిడెంట్ బాజిరెడ్డి జగన్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, డాక్టర్లు విశాల్, ప్రతిమారాజ్, కోచ్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

*- వినాయక్‌నగర్, మే 7*